వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 183 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-

## 37 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు
## హెచ్ ఆర్ పి ఎస్ డైరీ ఆవిష్కరణ





హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ

జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ కొంపల్లి సత్యనారాయణ శ్రీమతి అనురాధ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ మహిళా విభాగం నేషనల్ చైర్మన్ అండ్ ట్రెజరర్ గార్ల 37వ వివాహ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ఈరోజు ముఖ్య అతిథులు శ్రీ బి నాగమూర్తి శర్మగారు రిటైర్డ్ డిస్టిక్ జడ్జి మరియు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రజాప్రతినిధి గారు మరియు తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి టీపీసీసీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గారు ఉప్పల శ్రీనివాస్ గుప్తా గారు టీపీసీసీ రాష్ట్ర కో కన్వీనర్ ప్రచార కమిటీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ రాష్ట్ర అధ్యక్షులు ఐవిఎఫ్ మలిపెద్ది శంకర్ గారు స్టేట్ ప్రెసిడెంట్ ఆఓపా శంకర్ గారు శ్రీ గంధం రాములు గారు తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మరియు చాలామంది ముఖ్య అతిథులు ఇందులో భాగంగా 126 డివిజన్ హ్యాట్రిక్ కార్పోరేటర్ జగన్ గారు 25వ డివిజన్ కార్పొరేటర్ గారు మరియు, అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు ప్రైవేటు ఉద్యోగుల సంఘం మేడ్చల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్స్ వైస్ ప్రెసిడెంట్ మంజుల గారు పార్వతి సాగస్ గారు శ్రీ నారాయణ గారు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగద్గిరిగుట్ట వారు వీరవరపు కవితా దేవి బిఆర్ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం కాన్స్టెన్సీ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ మహిళా సెక్రటరీ ఆల్ ఇండియా తూర్క యంజాల్ గారు రవిరాజు బ్రదర్స్ రవీందర్ సింగ్ కిషోర్ వినోద్ చాలామంది మంచి అనుబంధంతో పెద్దలు గౌరవనీయులు జిల్లాలు వారిగా గ్రామాలు వారిగా కలసి ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో ఎంతోమంది అధికారులతో మిత్రులు పరిచయస్తులు స్నేహితులు కలుసుకున్న బంధువులు నా తోటి కలిసి ఉన్న వాళ్ళు ఆప్యాయత అనురాగాలతో ఆనందంగా ఈ కార్యక్రమానికి వచ్చి మేము కలకాలం ప్రేమ అనురాగాలతో దీర్ఘాయుష్షు సౌభాగ్యంతో మా జీవితం సాఫీగా సాగాలని అందరి ఆశీర్వాదాలతో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగినది పలువురు అతిథుల చేతుల మీదుగా హెచ్ఆర్పిఎస్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది వీరి ప్రతిభను గుర్తించి ఇతన్ని ప్రోత్సహించడం జరిగినది ఈ సందర్భంగా వచ్చిన అతిథులకు శాలువాలతో సత్కరించి మెమొంటోస్ అందజేశారు ఈ దంపతులు ఆనందం వ్యక్తపరిచారు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 183 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-




## ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

- దీ ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్

**కువైట్ సిటీ:**
ప్రధాని మోడీ కి కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-జాబెర్ అల్-సబా ఈ అవార్డును మోడీకి అందజేశారు. వివిధ దేశాల నుంచి ప్రధాని మోడీకి లభించిన 20వ అంతర్జాతీయ

-మిగతా 3 లో




## శాంతికి, ప్రేమకు ప్రతిరూపం ప్రఖ్యాత మెదక్ చర్చి

- రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ
- మెదక్ చర్చి వజ్రోత్సవ వేడుకలు

**-మెదక్**
శాంతికి ప్రేమకు మారుపేరుగా మెదక్ చర్చి నిలిచిపోయిందని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి నిర్మించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చి నిర్వాహకులు, పాస్టర్లు ఆదివారం ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల్లో ఆయన

-మిగతా 3 లో



## మహిళలు, వృద్ధుల స్కీంలపై కేజ్రీవాల్ కీలక ప్రకటన

**హైదరాబాద్ :**
18 ఏళ్లకు పైబడిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందించే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' స్కీంపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. ఈ స్కీంకు సంబంధించిన దరఖాస్తులను సోమవారం నుంచి ఇంటింటికి వెళ్లి ఆప్ వలంటీర్లు స్వీకరిస్తారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము మళ్లీ గెలిస్తే ఈ మొత్తాన్ని

-మిగతా 3 లో

# రాష్ట్ర అప్పులు తీరేదెట్టా..





- పెద్ద బకాయిలు సరే..
- చిన్న వాటి సంగతేంది?
- జీపీఎఫ్, గ్రాట్యుటీల చెల్లింపులకు సైతం కటకట
- పెండింగ్ బిల్లులపై నిర్దిష్ట కార్యాచరణ లేని వైనం
- ఎఫ్ఆర్‌బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పు తెచ్చిన సర్కార్
- గ్యారెంటీల రూపంలో మరో రూ.50 వేల కోట్లు, అవిగాక మరో రూ.15 వేల కోట్ల రుణాలు

**హైదరాబాద్**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో అప్పులను ఎలా తీరుస్తారు? బకాయిలను ఎలా సర్దుబాటు చేస్తారనేది తేలకుండా ఉంది. గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నాలుగు లక్షల బిల్లులు, రూ.40 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. వీటిలో బడా బడా కాంట్రాక్టర్లకు ఇచ్చే వేల కోట్లతోపాటు ఉద్యోగ విమరణ చేసిన వారు, పెన్షనర్లకు జీపీఎఫ్, గ్రాట్యుటీ రూపంలో

-మిగతా 3 లో



## ఈసీ సమగ్రతకు ప్రణాళికాబద్ధమైన హాని

- ఇది కేంద్రం కుట్రలో భాగం
- ఎన్నికల నిబంధనల్లో మార్పులపై
- కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఖర్గే ఆగ్రహం

**న్యూఢిల్లీ:**
కొన్ని ఎలక్ట్రానిక్ పత్రాలను బహిరంగంగా తనిఖీ చేయకుండా నిరోధించ టానికి ఎన్నికల నియమావళిని సవరించటంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం

-మిగతా 3 లో



## హైదరాబాద్ లో 40శాతం పెరిగిన నేరాలు

- గతేడాది 25488 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 35944 నమోదు
- అన్ని మతాల పండుగలు ప్రశాంతం
- పార్లమెంట్ ఎన్నికలూ ప్రశాంతం : హైదరాబాద్ వార్షిక నేర నివేదికపై సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్**
హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్‌లో గతేడాదితో పోల్చితే ఈ ఏడాది 40శాతం నేరాలు పెరిగాయని, అందులో సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ల చోరీలు అధిక సంఖ్యలో ఉన్నాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్

-మిగతా 3 లో

# అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత



- పూలకుండీలను ధ్వంసం చేసిన ఓయూ జేఏసీ విద్యార్థులు
- ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- ప్లకార్డులతో నిరసన..వారిని అడ్డుకుని చితకబాదిన బౌన్సర్లు
- రంగంలోకి పోలీసులు..అదుపులో ఆందోళనకారులు

**హైదరాబాద్**
సినీ హీరో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై కొందరు విద్యార్థి జేఏసీ నాయకులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ సర్కార్‌పై అల్లుఅర్జున్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ..ప్లకార్డులతో నిరసన చేస్తుండగా..బౌన్సర్లు వారిని చితక బాదారు. దీంతో

-మిగతా 3 లో

# సీఎం రేవంత్‌కు గుణపాఠం తప్పదు



- 'రైతు భరోసా' మోసాన్ని ఎదిరించండి
- ఉద్యమిస్తే మద్దతిస్తాం...
- బడే భాయ్ తో కలిసి చోటే భాయ్ మోసం
- ఆంక్షలతో సగం మందిని ఎత్తేసే కుట్ర
- రైతులకు కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్**
రైతు భరోసాను ఎగవేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదిరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన బహిరంగ లేఖ రాశారు. శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా అసలు విషయాన్ని తేల్చకుండా సంబంధంలేని అంశాలను ప్రస్తావించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను పక్కదారి పట్టించారని ఆరోపించారు. ఆంక్షలు, అనుమానాలు, సందేహాలు

-మిగతా 3 లో

# చెన్నై ఎగ్మోర్ రైలులో మంటలు..



–హైదరాబాద్

గద్వాల రైల్వేస్టేషన్‌లో చెన్నై ఎగ్మోర్ రైలును అధికారులు నిలిపివేశారు. అకస్మాత్తుగా రైలు ఎక్స్‌ప్రెస్ బోగీలో నుంచి దట్టంగా పొగలు వ్యాపించాయి. దాంతో అధికారులు వెంటనే రైలును ఆపి.. ప్రయాణికులను దింపివేశారు. కాచిగూడ నుంచి చెన్నైకి బయలుదేరిన రైలులో మంటలు చెలరేగాయి. ఎక్స్‌ప్రెస్ రైలులోని ఎనిమిదో నెంబర్ ఏసీ బోగిలో పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక కేకలు వేశారు.

# హెూం పాయే..!

శిండే శివసేనకు నిరాశ

–ఆశించిన పోర్ట్‌ఫోలియో దక్కని వైనం

– 'మహా' సీఎం ఫడ్నవీస్ వద్దే ఆ శాఖ



ముంబయి

మహారాష్ట్రలో అధికార కూటమి మహాయుతిలో భాగస్వామిగా ఉన్న శిండే శివసేనకు నిరాశే ఎదురైంది . కీలకమైన హెూం శాఖ కోసం ఎంతో గట్టిగా పట్టుబట్టిన ఆ పార్టీ చీఫ్ ఏక్‌నాథ్ శిండేకు అది దక్కలేదు. సీఎం ఎంపిక నుంచి అసంతృప్తిగా ఉన్న ఆయనకు కోరుకున్న శాఖ కూడా దక్కకపోవటంతో ఆ పార్టీ వర్గాలు నిరాశను వ్యక్తం చేస్తున్నాయి. శిండే కోరిన హెూం పోర్ట్‌ఫోలియోతో పాటు విద్యుత్, న్యాయ శాఖలను రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తన వద్దే ఉంచుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ శిండేకు పట్టణాభివృద్ధి, హౌజింగ్ అండ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ శాఖలను సీఎం కేటాయించారు. మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు వారాలకు పైగా గడిచింది. అయితే, శనివారం రాత్రి మంత్రులకు శాఖల కేటాయింపులు జరిగాయి. మరొక డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్.. కీలకమైన ఆర్థిక, ప్లానింగ్ పోర్ట్‌ఫోలియోలను తిరిగి పొందారు. సీఎం ఎంపిక విషయంలోనూ ఏక్‌నాథ్ షిండే అంసతృప్తిగానే ఉన్నారు. కీలకమైన హెూం శాఖ దక్కుతుందనుకున్నప్పటికీ.. అది ఆయనకు రాలేదు. ఇటీవలే శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్.. ఫడ్నవీస్‌ను కలిశారు. ఆయన తిరిగి బీజేపీ దగ్గరవుతున్నారన్న వార్తలూ వెలువడ్డాయి. దీంతో కూటమిలో తనకు తగిన గౌరవం దక్కటంలేదని శిండే అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తున్నది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలుగా ఫడ్నవీస్, ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లు ఈనెల 5న ప్రమాణస్వీకారం చేయగా.. 15న మంత్రివర్గ విస్తరణ జరిగిన విషయం విదితమే.

# సంభాల్‌లో బయటపడిన 150 ఏళ్ల నాటి మెట్ల బావి..

హైదరాబాద్



ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని చందౌసి ప్రాంతంలో ఒక మెట్ల బావిని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) బృందం గుర్తించింది. సంభాల్ జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా ఆదివారం ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో150 ఏళ్ల నాటి 'బావోలి'ని కనుగొన్నట్లు చెప్పారు. ఈ మెట్ల బావి చుట్టూ నాలుగు గదులతో కూడిన పాలరాతి నిర్మాణాలు, కొన్ని అంతస్తులు ఉన్నాయని వివరించారు. 'ఈ అహ్–బావోలి తలాబ్‌ను బిలారి రాజు తాత కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్నది. రెండు, మూడు అంతస్తులు పాలరాతితో, పై అంతస్తులు ఇటుకలతో నిర్మించారు. తవ్వకం చుట్టూ నాలుగు గదులు ఉన్నాయి' అని మీడియాతో అన్నారు. కాగా, శనివారం స్థానికంగా సమావేశం నిర్వహించిన తర్వాత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అక్కడ తవ్వకాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా తెలిపారు. మెట్ల బావిని గుర్తించిన నిర్మాణం పూర్తిగా మట్టితో కప్పి ఉందని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది మట్టిని తొలగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం 210 చదరపు మీటర్లు మాత్రమే బయట పడిందని తెలిపారు. మిగిలిన ప్రాంతం ఆక్రమణలో ఉందన్నారు. ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# తైవాన్‌కు సైనిక సాయాన్ని ఆపండి

–అమెరికా చర్యను తీవ్రంగా ఖండించిన చైనా



బీజింగ్

తైవాన్ జలసంధిలో శాంతి, సుస్థిరతలను దెబ్బతీసే అమెరికా యత్నాలను చైనా తీవ్రంగా ఖండించింది. తైవాన్‌కు సైనిక సాయం, ఆయుధాల అమ్మకాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. శనివారం తైవాన్‌కు 571.3 మిలియన్ డాలర్ల విలువైన సైనిక సహాయాన్ని వైట్‌హౌస్ ప్రకటించడంపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఆదివారం నాడిక్కడ ఒక ప్రకటన చేస్తూ, అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ 295 మిలియన్ల విలువైన ఆయుధాలను తైవాన్‌కు అమ్మేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం 'తైవాన్ స్వాతంత్ర్యానికి మద్దతు ఇవ్వబోమన్న అమెరికన్ నేతలు గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించడమేనని" చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు. అమెరికా తీసుకున్న ఈ చర్య 'తైవాన్ స్వాతంత్ర్య' వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాన్ని పంపుతుందని అన్నారు. చైనాకు చెందిన తైవాన్ ప్రాంతానికి మిలిటరీ సాయం, ఆయుధాల సరఫరాలకు ఆమోదం తెలపడం ద్వారా, ఒక చైనా సూత్రాన్ని, మూడు చైనా–అమెరికా సంయుక్త ప్రకటనలను, ముఖ్యంగా 1982 ఆగస్టు 17 ప్రకటనను, చైనా సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను తీవ్రంగా ఉల్లంఘించిందని ప్రతినిధి విమర్శించారు. .తైవాన్‌ను ఆయుధాలు ఇవ్వడం, తైవాన్ వేర్పాటువాదాన్ని ఎగదోయడం వంటి అమెరికా చర్యలు నిప్పుతో చెలగాటమాడడమే నని పేర్కొన్నారు. తైవాన్ అంశం చైనా కీలక ప్రయోజనాలకు సంబంధించిన అంశంగానే గాక, చైనా– అమెరికా సంబంధాలలో దాటకూడని మొదటి రెడ్ లైన్ కూడా అని నొక్కి చెప్పారు.

చైనాకు చెక్ పెట్టేందుకు తైవాన్‌ను పావుగా వాడుకోజూసే ఎలాంటి యత్నమైనా బెడిసికొట్టక తప్పదు అని ప్రతినిధి చెప్పారు. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని ప్రతినిధి చెప్పారు.ఇదిలావుండగా తైవాన్ వ్యవహారాలను చూసే చైనా విదేశాంగశాఖ విభాగం ప్రతినిధి జు ఫెంగ్లిన్ మాట్లాడుతూ, "తైవాన్ స్వాతంత్ర్యం" వేర్పాటువాద కార్యకలాపాలు, విదేశీ జోక్యం తైవాన్ జలసంధిలో శాంతికి పెద్ద ముప్పు అని పేర్కొన్నారు. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడాన్ని అమెరికా వెంటనే ఆపాలని, తైవాన్ అంశంపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చైనా కోరుకుంటోందని అన్నారు. అమెరికా మిలిటరీ బలగాలపై ఆధారపడి 'తైవాన్ స్వాతంత్ర్యం' సాధించాలనుకుంటున్న డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ అథారిటీకి కూడా ఇదే హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ నెల ప్రారంభంలో, తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేయాలన్న నిర్ణయానికి ప్రతిగా 13 అమెరికన్ మిలిటరీ కంపెనీలపైనా, అలాగే ఆరుగురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లపైన చైనా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే..

# పౌరుల భద్రత, రక్షణే మాకు ముఖ్యం

– పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదు

– చట్ట ప్రకారమే అల్లు అర్జున్, మోహన్‌బాబుపై చర్యలు : రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్

– సంధ్య థియేటర్ ఘటనపై స్పందన

– కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో భరోసా కేంద్రం ప్రారంభం



కరీంనగర్

పౌరుల భద్రత, రక్షణ తమకు ముఖ్యమని, పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదని, సినీ హీరో అయినా క్షేత్రస్థాయిలో పరిస్థి తులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో నిర్మించిన భరోసా కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్ ఘటనపై డీజీపీ స్పందించారు. సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లాలంటే పౌరులు బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సినీ ప్రమోషన్ కంటే పౌరుల భద్రత, రక్షణే తమకు ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమని, అల్లు అర్జున్‌కు తాము వ్యతిరేకం కాదని.. చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగటం సమాజానికి ఏమాత్రం మంచిది కాదని తెలిపారు. జర్నలిస్టుపై దాడి ఘటనలో సినీ నటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని, ఈ విషయంలో చట్టపకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. అందువల్లనే ప్రతి జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 20 ఎస్పీ కార్యాలయాలు, మరో తొమ్మిది కమిషనరేట్లు ఉన్నాయని, ఇప్పటివరకు 27 భరోసా కేంద్రాలను ప్రారంభించినట్టు చెప్పారు. కరీంనగర్‌లో భరోసా కేంద్రాన్ని నిర్మించేందుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులను వెచ్చించి దాదాపు 6,800 చదరపు అడుగుల భవనాన్ని నిర్మించిందని వివరించారు. ఐజీ రమా రాజేశ్వరితో కలిసి భవనాన్ని ప్రారంభించిన డీజీపీ భరోసా కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో నక్సలిజం లేదని తాము భావించడం లేదని, ఇక్కడివారు పొరుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు.

# ఢిల్లీ శకటానికి నో ఛాన్స్

ఆమోదించని నిపుణుల కమిటీ



న్యూఢిల్లీ:

రిపబ్లిక్ డే–2025 వేడుకల్లో ప్రదర్శించటం కోసం ఢిల్లీ ప్రభుత్వం ప్రతిపాదించిన శకటాన్ని నిపుణుల కమిటీ ఆమోదించలేదు. దీంతో ఈ సారి రిపబ్లిక్ వేడుకల్లో ఢిల్లీ శకటం కనబడే అవకాశాలు లేవు. ఇక మిజోరాం, సిక్కింలు ఈ సారి వేడుకల్లో పాల్గొనలేమని చెప్పాయి. వచ్చే ఏడాది జనవరి 26న జరగనున్న గణతంత్ర వేడుకలకు రోస్టర్‌లో మొదట ఎంపిక చేసిన 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)ల నిపుణుల కమిటీ సమావేశానికి లక్షద్వీప్‌తో పాటు అండమాన్ నికోబార్ దీవుల అధికారులు రాలేదని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. 'నిపుణుల కమిటీ థీమ్, కాన్సెప్ట్, డిజైన్‌లు, విజువల్ ఎలిమెంట్స్‌లోని పలు అంశాలను పరిశీలిస్తుంది. రోస్టర్‌లోని 15 రాష్ట్రాలు, యూటీలలో, నిపుణుల కమిటీ ఢిల్లీ శకటం ప్రతిపాదనను ఆమోదించలేదు" అని వివరించాయి. అయితే, ఢిల్లీ ప్రభుత్వ ప్రతిపాదన వివరాలు, అది ఆమోదింపబడకపోవటానికి గల కారణాలు మాత్రం వెంటనే తెలియరాలేదు. కాగా, గత రెండు దశాబ్దాల్లో ఢిల్లీ ఏడు సార్లు తన శకటాన్ని ప్రదర్శించిందని సదరు వర్గాలు చెప్తున్నాయి. అయితే, శకటం ఎంపికలో వివక్ష చూపుతున్నారనే వాదనలూ ఇప్పటికే ఉన్నాయి. రిపబ్లిక్‌డే–2024 వేడుకలకు ముందు ఢిల్లీ, పంజాబ్, కర్నాటక రాష్ట్రాలు ఇవే ఆరోపణలు చేశాయి. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై వివక్ష కొనసాగుతున్నదనీ, గుజరాత్, యూపీ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు మాత్రం వరుసగా ఎంపికవుతున్నాయనే వాదనలూ ఉన్నాయి. అయితే, గత రెండు దశాబ్దాల్లో ఈ రెండు రాష్ట్రాల కంటే అనేక రాష్ట్రాలు చాలాసార్లు ఎంపికయ్యాయనీ, ఇందులో జమ్మూకాశ్మీర్, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, అసోం వంటి రాష్ట్రాలున్నాయని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి.

# రాష్ట్ర అప్పులు తీరేదెట్టా

(మొదటి తరువాయి)

చెల్లించాల్సిన రూ.20 లక్షలు, రూ.30 లక్షల్లాంటి బాకీలు కూడా ఉన్నాయి. వీటిని చెల్లించేందుకు కూడా 'కటకట' ఏర్పడటం గమ నార్హం. సచివాల యానికి మంచి నీటి పీపాలను సరఫరా చేసే ఓ చిన్న సైజు కాంట్రాక్టరుకు రూ.4 లక్షల బిల్లు ఐదు నెలల నుంచి పెండింగ్‌లో ఉందని తెలిసింది. తమ పిల్లల పెండ్లిళ్లు, వారి ఉన్నత చదువుల కోసం జీపీఎఫ్, గ్రాడ్యుటీ ఉపయోగపడుతుందని భావించిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు%ా% చెక్కులు, టోకెన్లు విడుదలైనా డబ్బులు తమ ఖాతాల్లో పడటం లేదని వాపోతున్నారు. ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ ఇలాంటి చిన్న బిల్లులనైనా చెల్లించటం ద్వారా ఆయా బాధితులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. మరోవైపు వివిధ ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలకు రేషన్ బియ్యం సరఫరా, వివిధ భవనాలకు అద్దెల చెల్లింపులు కూడా సమస్యాత్మకంగానే ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఒక్కో కాంట్రాక్టరుకి రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఇవన్నీ ప్రస్తుతం పెండింగ్‌లో ఉండటం గమనార్హం.

**ఏడాది కాలంలో అప్పుల పరిస్థితి ఇదీ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఏడాది కాలంలో ఎఫ్‌ఆర్‌బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పులను తీసుకున్నారు. ఇవిగాక గ్యారెంటీల రూపంలో మరో రూ.50 వేల కోట్లు, గ్యారెంటీలు లేకుండా ఇంకో రూ.15 వేల కోట్ల మేర రుణాలను ప్రభుత్వం తీసుకుంది. మరోవైపు బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో చేసిన అప్పు రూ.6,71,157 కోట్లని రేవంత్ సర్కార్ తన శ్వేతపత్రంలో ప్రకటించింది. ఆ కాలంలో ఉన్న బకాయిలు రూ.40,154 కోట్లు. ఇవి రెండూ కలిపితే మొత్తం అప్పు రూ.7,11,311 కోట్లుగా తేలింది. వీటికితోడు పదేండ్ల కాలంలో కార్పొరేషన్ రుణాలు కూడా పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. పౌరసరఫరాల కార్పొ రేషన్‌కు రూ.50 వేల కోట్లు, విద్యుత్ సంస్థల పేరిట మరో రూ.70 వేల కోట్ల రుణాలున్నాయి. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు, వడ్డీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీనెలా కిస్తీలు కడుతుండటం మంచిపరిణామమే. ఇదే సయమంలో పౌర సరఫరాల కార్పొరేషన్, విద్యుత్ సంస్థలకు ఉన్న రుణాలను దశలవారీగానైనా చెల్లించాలనీ, లేదంటే మున్ముందు ఆయా సంస్థలకు ఇబ్బందులు తప్పబోవని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బకాయిలు, చెల్లింపులు, అప్పులపై ప్రజలకు భరోసా కల్పించాలంటే ప్రభుత్వం తక్షణమే నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలి. మరో రెండున్నర నెలల్లో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రతిపాదించాల్సిన తరుణంలో ఇందుకనుగుణంగా సర్కారు అడుగులేయాల్సి ఉంది. కొత్త సంవత్సరంలో జనవరి నుంచే వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు, సంబంధిత సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశంలో ఏ రకంగా ముందుకెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# హైదరాబాద్ లో 40శాతం పెరిగిన నేరాలు

(మొదటి తరువాయి)

తెలిపారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ వార్షిక నేర నివేదికపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశంలో మాట్లాడారు. గతేడాది 25,488 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, ఈ ఏడాది 35,944 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని తెలిపారు. చెదురుమదురు సంఘటనలు మినహా 2024 వ సంవత్సరం చాలా ప్రశాంతంగా గడిచిందన్నారు. హౌంగార్డు నుంచి సీపీ వరకు అందరూ కష్టపడటంతో నగరంలో అన్ని పండుగలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతోపాటు పార్లమెంట్ ఎన్నికలూ ప్రశాంత వాతావరణంలో ముగిసాయని తెలిపారు. నగరం ప్రశాంతంగా ఉందని, క్రైమ్ జరిగిన సమయంలో పోలీసులు ఏడు నిమిషాలకన్నా తక్కువ సమయానికే చేరుకుంటున్నారని అన్నారు.

కమిషనరేట్ పరిధిలో 129 పెట్రోలింగ్ కార్లు ఉండగా, 210 బ్లూకోల్ట్స్ వాహనాలతోపాటు ఇంటర్ సెప్టర్ వాహనాలు విజిబుల్ పోలీసింగ్‌లో భాగస్వామ్యం చేశామన్నారు. ఈ ఏడాది సౌండ్ పొల్యూషన్‌ను తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని, డీజేలను నిషేధించామని, దాంతో ప్రజలు హ్యాపీగా ఉన్నారని తెలిపారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి సంఘటన తర్వాత నిరాశ్రయులను షెల్టర్ హౌమ్‌లకు తరలించామన్నారు. రోడ్లు, ఫుట్‌పాత్‌పై ఉన్న వాళ్లపై అన్ని స్టేషన్ పరిధిలో చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఆపరేషన్ రోప్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. ట్రై కమిషనరేట్ పరిధిలో 85 లక్షలకు వాహనాల సంఖ్య పెరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్స్ ప్రకారం టౌన్ వెండింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని, ప్రజా ప్రతినిధులను ఈ కమిటీల్లో భాగస్వామ్యం చేసి ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తామన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కట్టడి చేయడంలో టాస్క్‌ఫోర్స్ ముందుందని, రౌడీలపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోందన్నారు. నేరాలు గుర్తించడంలో సీసీటీవీల పాత్ర ముఖ్యమైందని, వచ్చే సంవత్సరం పాడైన సీసీటీవీల స్థానంలో కొత్తవి పెడతామన్నారు.

ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ మేనేజ్‌మెంట్ కోసం డ్రోన్స్ వినియోగిస్తామని తెలిపారు. రియల్ ఎస్టేట్ మోసాల్లో డిపాజిట్ పేర్లతో జరిగే మోసాల్లో ప్రాపర్టీ అటాచ్‌మెంట్ చాలా త్వరగా చేస్తున్నామన్నారు. ధన్వంతరి కేసులో 88 ప్రాపర్టీలను అటాచ్ చేశామన్నారు. ఈ ఏడాది ఏసీబీ కేసులో 35 మంది పోలీసులు వివిధ విభాగాల్లో సస్పెండ్ అయ్యారన్నారు. గతేడాది 327 రోడ్డు ప్రమాదాలు జరగ్గా ఈ ఏడాది 215కి తగ్గాయన్నారు.

**రెడ్ కార్నర్ నోటీసులో చాలా ప్రాసెస్ ఉంటుంది..**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతుందని, ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావుని ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు.

రెడ్ కార్నర్ నోటీసులో చాలా ప్రాసెస్ ఉంటుందని, ఢిల్లీలో సీబీఐని కలిసి రెడ్ కార్నర్ నోటీసులు త్వరగా జరిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ప్రభాకర్ రావు రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికా ప్రభుత్వానికి పెట్టుకొన్నాడని తెలిసింది.

**సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతాం**

సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతామని సీపీ తెలిపారు. తాజాగా 36 రకాల సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. ఈ సంవత్సరం రూ.297 కోట్ల సైబర్ మోసాలు జరిగాయని, 4047 కేసులు నమోదయ్యాయని తెలిపారు. డిజిటల్ అరెస్ట్‌లు, పెట్టుబడుల మోసాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రూ. 42 కోట్లు రికవరీ చేశామని, 500లకు పైగా సైబర్ నేరగాళ్ళను అరెస్ట్ చేశామని తెలిపారు. గుజరాత్, రాజస్థాన్, సౌత్ ఇండియాకి చెందిన సైబర్ నేరగాళ్ళు ఎక్కువగా ఉన్నారని, బ్యాంకింగ్ సిస్టమ్ ద్వారానే సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో బ్యాంకు అధికారుల పాత్ర కూడా ఉందన్నారు.

**మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత..**

నగరంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీపీ తెలిపారు. మహిళా భద్రత విభాగంలో మొత్తం 7 ఉమెన్ పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. పోకిరీలు, ఆకతాయిలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఈ ఏడాది 1465 కేసులు నమోదు చేయగా, 2208 మందిని షీటీమ్స్ పట్టుకున్నాయని వివరించారు. ఈ కేసుల్లో 33 మందికి శిక్ష పడిందన్నారు.

# పధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

(మొదటి తరువాయి)

అవార్డు ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ బుష్ తదితరులు దీన్ని అందుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.కువైట్ పర్యటన ముగించుకుని ప్రధాని ఢిల్లీకి చేరుకున్నారు.

## శాంతికి, ప్రేమకు ప్రతిరూపం

# ప్రఖ్యాత మెదక్ చర్చి

(మొదటి తరువాయి)

పాల్గొన్నారు. మొదట రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవవర్మకు ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయకుమార్ రెడ్డి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని తన సందేశాన్ని అందించారు. మెదక్ కాథెడ్రల్ పునాదిని 20వ శతాబ్దం ప్రారంభంలో మహా కష్టకాలంలో, కరువు వేధించిన సమయంలో నిర్మించారన్నారు. రేవరెండ్ చార్లెస్ వాకర్ తమ అపారమైన విశ్వాసంతో.. భవిష్యత్తు తరాల కోసం శక్తి సౌధంగా నిలిచే చర్చిని నిర్మించడం మెదక్ జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. గోతిక్ రివైవల్ శైలిలో నిర్మించబడిన ఈ కాథెడ్రల్, ఆసియా ఖండంలోని అతిపెద్ద చర్చిల్లో ఒకటిగా నిలుస్తోందన్నారు. 5,000 మందికి పైగా కూర్చునే సామర్థ్యం గల చర్చి, దాని అద్భుతమైన మినార్‌లు, అందమైన స్టెయిన్డ్ గ్లాస్ విండోలు, స్ఫూర్తిదాయకమైన రూపకల్పనతో, కేవలం శిల్పకళ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారని తెలిపారు. మెదక్ కాథెడ్రల్ కేవలం ఒక నిర్మాణం కాదని, ఇది క్రీస్తు బోధనలకు జీవమిచ్చే ప్రతీక అని అన్నారు. గత శతాబ్దంగా ఈ చర్చి అనేక మందికి విద్య, వైద్యం అందించిందని, లోకానికి ఆధ్యాత్మిక మార్గ నిర్దేశనం అందించిందని చెప్పారు. "నేను మిమ్మల్ని ప్రేమించినట్టే, మీరు ఒకరిని మరొకరు ప్రేమించండి" అనే క్రీస్తు బోధనకు ఈ కాథెడ్రల్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవం, మరొక శతాబ్దపు సేవ, విశ్వాసం, పరివర్తనకర ప్రభావానికి నాంది కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. అందరి జీవితాల్లో శాంతి, అభివృద్ధి, విజయాలు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి దానకిషోర్, అదనపు కలెక్టర్ నగేష్, ప్రెస్ బ్రీటర్ ఇన్‌చార్జి శాంతయ్య, చర్చి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, వృద్ధుల స్కీంలపై కేజ్రీవాల్ కీలక ప్రకటన

(మొదటి తరువాయి)

రూ.1,000 నుంచి రూ.2,100కు పెంచుతామని కేజ్రీవాల్ తెలిపారు. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈవివరాలను ఆయన చెప్పారు. ఈ స్కీంకు అప్లై చేసేందుకుగానూ ఓటరు గుర్తింపు కార్డును చూపిస్తే సరిపోతుందన్నారు. 60 ఏళ్లకు పైబడిన వారికి ఉచిత చికిత్సను అందించేందుకు ఉద్దేశించిన సంజీవని యోజనకు కూడా సోమవారం నుంచే ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను స్వీకరిస్తామని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# అల్లు అర్జున్ ఇంటివద్ద ఉద్రిక్తత

(మొదటి తరువాయి)



ఆగ్రహించిన విద్యార్థులు అక్కడే ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రాళ్లు రువ్వినట్టు సమాచారం. సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటన కేసులో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అల్లుఅర్జున్ ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటనపై రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన అల్లు అర్జున్ తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగు తోందని, శాసనసభలో రేవంత్ చెప్పినవన్నీ అవాస్తవాలని సీఎం పేరు ప్రస్తావించకుండా చెప్పారు. తనపై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోంద న్నారు. అల్లు అర్జున్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకో వాలంటూ కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అల్లు అర్జున్‌కు బీఆర్ఎస్, బీజేపీ నేతలు అండగా నిలవటంతో అగ్నికి మరిం త ఆజ్యం పోసినట్లైంది. దీంతో అల్లు అర్జున్ ఇంటి వద్ద విద్యార్థి నాయకులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పలువురు ఆందోళన కారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ఈసీ సమగ్రతకు ప్రణాళికాబద్ధమైన హాని



(మొదటి తరువాయి)

చేశారు. ఇది ఎన్నికల సంఘం(ఈసీ) సంస్థాగత సమగ్రతను నాశనం చేయటానికి మోడీ ప్రభుత్వ క్రమబద్ధమైన కుట్రలో భాగమని ఆరోపించారు. ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి అని కూడా ఖర్గే ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈసీని నిర్వీర్యం చేయటానికి మోడీ గతంలో ఎన్నికల కమిషనర్లను నియమించే సెలక్షన్ ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారని గుర్తు చేశారు. "ఇప్పుడు వారు చేసే కుట్రలు బయటకు రాకుండా మార్పులు చేస్తున్నారు. ఓటర్ల పేర్లు తొలగింపు, ఈవీఎంలలో పారదర్శకత లేకపోవటం వంటి అక్రమాల గురించి మేం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఈసీ స్పందించలేదు. ఇప్పుడు కేంద్రం చేస్తున్న కుట్రలు బయటకు రాకుండా చేసేందుకు పోలింగ్‌కు సంబంధించిన సీసీ ఫుటేజీని, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. వీటిని బట్టి చూస్తే ఈసీ తన స్వతంత్రతను కోల్పోతున్నదని వెల్లడవుతున్నది" అని ఖర్గే అన్నారు. సీసీటీవీ కెమెరా, వెబ్‌కాస్టింగ్ ఫుటేజీలతో పాటు అభ్యర్థుల వీడియో రికార్డింగ్‌ల వంటి కొన్ని ఎలక్ట్రానిక్ పత్రాల విషయంలో ప్రజా తనిఖీని నిరోధించేందుకు ప్రభుత్వం ఎన్నికల నియమావళిలో మార్పులు చేసింది. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సిఫారసు ఆధారంగా, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శుక్రవారం ఎన్నికల నియమావళి, 1961లోని రూల్ 93(2)(ఏ)ను సవరించింది.

# సీఎం రేవంత్ గుణపాఠం తప్పదు

(మొదటి తరువాయి)




వేటికీ సమాధానం చెప్పకుండా దాట వేశారని విమర్శించారు. "ఎన్నికలకు ముందు అందరికీ అన్నీ.. ఎన్నికలయ్యాక కొందరికే కొన్ని" అంటూ ఉద్యోగులు, ఐటీ, పాన్‌కార్డు హౌల్డర్లకు కటింగ్‌లు పెట్టి ఏదో రకంగా తప్పించుకోవాలన్న ఎజెండా తప్ప ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సన్నాలకు రూ.500 బోనస్ పేరిట మొత్తం సీజన్లో రూ.700 కోట్లు చెల్లించి, రూ.7,500 కోట్లకు ఎగనామం పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన రైతు భరోసాను డిసెంబర్ 9న చెల్లిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఏడాది గడిచినా అడుగు ముందుకు వేయలేదనీ, ఇప్పుడేమో మళ్లీ సంక్రాంతి తర్వాత అంటూ దాటవేస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను రైతు భరోసాపై నిలదీయాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.73 వేల కోట్ల రైతుబంధు మొత్తంగా బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రూ.లక్ష కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని చెప్పారు. "రైతుబంధు లబ్ధిదారుల్లో 80 శాతం దళిత, గిరిజన, బహుజన రైతులే వున్నారు. పదెకరాల పైబడి వున్న రైతులు 1.3 శాతం మంది మాత్రమే. వాస్తవాలను కప్పిపుచ్చి రైతుబంధు మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు! పంట పెట్టుబడి రైతు హక్కు. రైతుకు ఏమిచ్చినా, ఎంతిచ్చినా తక్కువే! విత్తు వేసిన నాటి నుంచి పంట అమ్మేదాకా భరోసా లేదు. రాష్ట్రంలో 47 శాతం మందికి ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ వ్యవసాయం! రెతులు, రైతు కూలీల బతుకు బాగుండాలంటే వ్యవసాయానికి సబ్సిడీలు ఇవ్వాలి" అని కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు.

## సంపాదకీయం

# చైర్ కాదు ఫైర్

తెలంగాణ రాజకీయాలలో వేడి పుట్టింది. ఏడాది క్రితం వరకు తెలంగాణలో తిరుగులేని అధికార కేంద్రంగా వెలుగొందిన మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును ఏ 1గా పేర్కొంటూ అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసింది. అందరిలాగే తండ్రి కేసీఆర్ మాటలు నమ్మి రేపో మాపో ముఖ్యమంత్రి కూడా అవుతానని కొంతకాలం పాటు ఊహల పల్లకిలో విహరించిన కేటీఆర్‌కు, రేపో మాపో జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. ఫార్ములా -ఈ రేసు కేసులో ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పకడ్బందీగా పావులు కదిపింది. ఫార్ములా -ఈ రేసు వ్యవహారం కేటీఆర్ మెడకు చుట్టుకోబోతున్నదని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నందున తెలంగాణ సమాజం కూడా దీన్నో సంచలనంగా పరిగణించడం లేదు. అయితే భారత రాష్ట్ర సమితి నాయకులు, శ్రేణులు మాత్రం తమ అధినేతలను జైలుకు పంపితే తమ నెత్తిన పాలు పోసినట్టేనని ఆంతరంగిక సంభాషణల్లో సంబరపడిపోతున్నారు. అందుకే జైలుకు వెళ్లి వచ్చిన వాళ్లు ముఖ్యమంత్రి అవుతారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు చెప్పుకొంటున్నారు. అలా అయితే ముందుగా కవిత ముఖ్యమంత్రి అవుతారని కాంగ్రెస్ నాయకులు కౌంటర్‌గా ఎగతాళి చేస్తున్నారు. నిజానికి జైలుకు వెళ్లి వచ్చినంత మాత్రాన ఎవరూ అమాంతం ముఖ్యమంత్రి అయిపోరు. అలా అయితే అవినీతి కేసులలో అరెస్టయ్యి జైలుకు వెళ్లడానికి చాలా మంది క్యూ కడతారు. ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లి రావడం వెనుక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహం ఉంది. తన ఒక్కగానొక్క బిడ్డ పెళ్లిని కూడా దగ్గరుండి సంతోషంగా జరిపించుకొనే అవకాశం లేకుండా కేసీఆర్ అండ్ కో చేసినందున రేవంత్‌రెడ్డిలో కసి పెరిగింది. ఈ కారణంగానే ఆయన తెలుగుదేశం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి చాలా వేగంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగారు. ఆనాటి నుంచి ఎన్నికల వరకు కేసీఆర్‌పై అలుపెరుగని పోరాటం చేసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయ తీరానికి చేర్చారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను తొలగించడం కూడా రేవంత్‌రెడ్డికి కలసివచ్చింది. ఇవన్నీ ఒక ఎత్తు కాగా, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తన నియంతృత్వ పోకడలతో ప్రజలకు దూరం అవడం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి ప్రధాన కారణం అయింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పాత్రకు పరిమితమైన బీఆర్ఎస్.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై అధికార మార్పిడి జరిగిన నాటి నుంచే పోరాటాన్ని ఉధృతం చేసింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి తగిన సమయం ఇవ్వకుండా ఆందోళనలు చేయడాన్ని ప్రజలు కూడా హర్షించడం లేదు. అయితే ప్రజాభిప్రాయంతో నిమిత్తం లేకుండా కల్వకుంట్ల కుటుంబానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మధ్య ఏర్పడిన వ్యక్తిగత వైషమ్యాలు తార స్థాయికి చేరాయి. ఈ ఏడాది కాలంలో ఒకటి రెండు సందర్భాలలో దుందుడుకుగా వ్యవహరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తనను నిత్యం దుర్భాషలాడుతున్న కేటీఆర్ విషయంలో మాత్రం పకడ్బందీగా పావులు కదిపారు. ఫార్ములా ఈ రేసు వ్యవహారాన్ని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు వివరించి ఆయన నుంచి ముందస్తు అనుమతి పొందారు. సాంకేతిక కారణాలపై కేటీఆర్‌కు వెంటనే బెయిల్ రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పుష్ప -2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఒక దురదృష్టకర సంఘటనలో ఓ మహిళ మృతి చెందిన కేసులో ఆ సినిమా హీరో అల్లు అర్జున్‌ను అనూహ్యంగా అరెస్టు చేయించడం, ఇప్పుడు మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్‌పై కేసు పెట్టించడం ద్వారా తాను ఏమిటో చెప్పకనే చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. ఈ రెండు చర్యల వల్ల రాజకీయంగా లాభమా? నష్టమా? అన్నది ఇప్పటికిప్పుడు తేలే అంశం కాదు గానీ 'సీఎం అంటే కేవలం కుర్చీ కాదు.. ఫైర్' అని రేవంత్‌రెడ్డి రుజువు చేస్తున్నారు. అంతే కాదు, పార్టీపైన, ప్రభుత్వంపైన తనకు పట్టు ఉందని కూడా రుజువు చేసుకున్నారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం చిత్ర పరిశ్రమలోనే కాదు ఎలీట్ సొసైటీలో ప్రకంపనలు సృష్టించింది. మహిళ మృతికి అల్లు అర్జున్ ప్రత్యక్ష కారణం కాకపోయినప్పటికీ, అంటే కుట్రపూరిత ఉద్దేశంతో వ్యవహరించనప్పటికీ కేసులో చిక్కుకున్నారు. దీంతో అల్లు అర్జున్ అరెస్టుకు మహిళ మృతి మాత్రమే కారణమా? లేక మరేదన్నా కారణం ఉందా? అని ప్రజలు ఆరా తీయడం మొదలుపెట్టారు. పుష్ప%-%2 ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అల్లు అర్జున్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరు మర్చిపోయారు. ఏడాదిగా ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి పేరును హైదరాబాద్‌లో నివసిస్తున్న అల్లు అర్జున్ మర్చిపోవడాన్ని నెటిజన్లు సైతం హర్షించలేదు. అంతే, సినిమా హీరో అయితే ఏమిటి గొప్ప? ప్రజల్లో నేనే నిజమైన స్టార్‌ని! అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వాళ్లు సినిమావాళ్ల జోలికి వెళ్లేవారు కాదు. ముఖ్యంగా హీరోలకు ఎంతో గౌరవం ఇచ్చేవారు. జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినిమా హీరోలతో ఆడుకున్నారు. బడా బడా స్టార్లు తన వద్దకు పరిగెత్తుకుంటూ వచ్చి దేబిరించేలా చేశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి జగన్‌లా క్రూరంగా కాకుండా చట్టాన్ని ఉపయోగించి తానేమిటో చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందని చెప్పి అక్కినేని నాగార్జునకు చెందిన 'ఎన్ కన్వెన్షన్'ను ఉన్నపళంగా కూల్చివేయించారు. ఇప్పుడు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి ఒక రాత్రి జైల్లో గడపాల్సిన పరిస్థితి కల్పించారు. దీంతో చిత్ర పరిశ్రమ వెన్నులో వణుకు పుట్టింది. చంద్రబాబు, రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రులు అయినప్పుడు సినీ ప్రముఖులు స్వయంగా వెళ్లి వారిని అభినందించేవారు. జగన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి విషయంలో ఇది వెంటనే జరగలేదు. హైదరాబాద్‌లో నివసిస్తున్నా కూడా తెలంగాణ ముఖ్యమంత్రి పేరును సినిమా వాళ్లు గుర్తుంచుకోకపోవడాన్ని రేవంత్‌రెడ్డి జీర్ణించుకోలేకపోయి ఉండవచ్చు. ఎన్నికల ముందు వరకు సినీ ప్రముఖులు పలువురు అప్పటి మంత్రి కేటీఆర్‌తో రాసుకు పూసుకు తిరిగేవారు.

# అంబేద్కర్‌కు అవమానం-పార్లమెంటుకు గ్రహణం



దేశంపై తన నిరంకుశాధిపత్యాన్ని రుద్దడానికీ, ప్రత్యక్ష పరోక్ష పద్ధతులలో ప్రత్యర్థులపై ప్రతిపక్షాలపై దాడి చేయడానికి మోడీ ప్రభుత్వం ఎంత దూరమైనా పోవడానికి సిద్ధంగా వుందని ఈ వారం రోజుల పార్లమెంటు సమావేశాలు హెచ్చరిస్తున్నాయి. ఆఖరుకు అనుకున్నదాని కన్నా ముందే ఆర్థంతరంగా ఏకపక్షంగా వాటిని ముగించి, కీలక చర్చలన్నింటికీ మంగళం పాడటం వ్యూహాత్మకంగా జరిగిందే. అటు రాజ్యాంగానికి ఎసరు పెడుతూ రాజకీయ రభస రగిలించడమే గాక భౌతికంగా ఇటు రాష్ట్రాల్లోనూ, అటు రాజధానిలోనూ బీజేపీ-సంఘ్ పరివార్ ప్రయోగిస్తున్న పాచికలు అన్నీఇన్నీ కావు. బడా మీడియా, అనేక కీలక ప్రాంతీయ పార్టీలూ వంత పాడుతున్నాయి గనక సామాన్య ప్రజలకు వీటి తీవ్రత అందకుండా పోతున్నది. ఒకదానికి ఒకటి అడ్డం పెడుతూ అనుకున్న దిశలో బండి నడిపించుకోవడానికి బీజేపీ- ఎన్డీయే భాగస్వాములను కూడా మద్దతుదారులుగా మార్చుకుంటున్నది. దేశ చరిత్రలోనే లేని విధంగా పార్లమెంటు వేదికపై అడ్డుకోవడాలు, అఘాయిత్యాలు జరిగినా తెలుగురాష్ట్రాల్లో కీలక ప్రాంతీయపార్టీలు నోరు మెదపకపోవడం ఇందుకో ఉదాహరణ మాత్రమే. తెలుగుదేశం, జనసేన నేరుగా ఎన్డీయేలో వుండి బలపరుస్తుంటే వైసీపీ బయటనుంచి తోడు నిలుస్తున్నది. బీఆర్ఎస్ అటూ ఇటూ కాకుండా కాంగ్రెస్, బీజేపీ ఒకటననే వింతవాదనతో పరోక్షంగా సహకరిస్తున్నది. ప్రాంతీయ ప్రత్యర్థుల మధ్యనే ప్రదక్షిణలు చేస్తున్న తెలుగు మీడియా జాతీయస్థాయి చర్చలో స్పష్టమైన కోణాలను చూపించ కుండా రాష్ట్ర రాజకీయాల స్థాయికి దించేస్తున్నది. అందుకే ఇది తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి లోతుగా చర్చించాల్సి వుంది.

అదానీ టు సొరేస్ ఈ సమావేశాలు మొదలవడానికి ముందే అదానీ భాగోతం అమెరికాలో భగ్గుమన్నది. మోడీ నుంచి జగన్ వరకూ విస్తరించిన ఈ వ్యవహారంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ అంశం చర్చకు చేపట్టాలని ప్రతిపక్షాలు ఎంతగా పట్టుపట్టినా, పోరాడినా మొండిగా నిరాకరించిన బీజేపీ కుయుక్తులతో రాజ్యాంగ ఏర్పాటు 75వ వార్షికోత్సవాల ప్రహసనం చేపట్టి ప్రవచనాలు గుప్పించింది. నెహ్రూపై ద్వేషపూరితమైన వ్యాఖ్యలతో విషం కక్కింది. అదానీపై చర్చను పక్కదోవ పట్టించడం కోసం జార్జి సోరేస్ కథనం తీసుకొచ్చి సోనియాగాంధీ,కాంగ్రెస్‌లతో పాటు లౌకిక పక్షాలు కూడా ఆయన తరపున పనిచేస్తున్నారని దుష్ప్రచారానికి దిగింది. గతంలో సమాంతర మీడియాపై దాడికి కూడా ఇదే వాదన చేయడం గుర్తుండి వుంటుంది. ఏతావాతా సోరేస్‌తో చేతులు కలిపి భారతదేశానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయనేది సంఘ్పరివార్ అల్లుతున్న అబద్ధ పురాణం. అదే నిజమైతే పదేండ్లుగా అప్రతిహత అధికారం చెలాయిస్తున్నవారు ఎందుకు శోధించి బయటకు తీయలేక పోయారు? న్యూస్‌క్లిక్, వైర్ వంటివాటికి ఆండగా వున్న సింగం చైనా ఏజెంట్ అంటూ ఇదే ప్రచారం చేశారు గాని చివరకు చెప్పిందేమీ లేదు.ఇప్పుడు తామే చైనాతో సాధారణ సంబంధాలకు చొరవ తీసుకున్నారు. దేశద్రోహులుగా ప్రతిపక్షాలపై ముద్రవేయడం ఒక పథకం ప్రకారం సాగుతున్న కుట్ర. సీపీఐ(ఎం) సభ్యుడు జాన్‌బ్రిటాస్ రాజ్యసభలో దీనిపై చక్కటి చురకవేశారు. నెహ్రూ వ్యతిరేక ప్రచారం కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వశాఖనే ఏర్పాటు చేస్తే పోతుందని ఆయన అన్నారు.మాజీ ప్రధాని వాజ్‌పేయి స్వయంగా రాజ్యసభలో ఒకప్పుడు నెహ్రూను రాముడితో పోల్చారని, అలాంటి నెహ్రూ ఇప్పుడు రావణుడై పోయాడని వ్యాఖ్యానించారు. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని రద్దు చేసిన నెహ్రూతో తమకు విభేదాలున్నాయి. కానీ, ఆయనపై ద్వేషప్రచారానికి తాము వ్యతిరేకమన్నారు. ఎమర్జెన్సీని తాము వ్యతిరేకిం చాము కానీ, ఇప్పుడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని హెచ్చరించారు. 56 అంగుళాల చాతీ గల ప్రధాని హయాంలో బయటనుంచి ఎవరో మన దేశాన్ని అస్థిరపర్చే కుట్ర చేస్తున్నారని చెప్పుకోవడం అవమానం కాదా? అని బ్రిటాస్ వేసిన ప్రశ్న ఎక్కడా కనిపించకపోవడం ఆశ్చర్యమే. సొరేస్‌తో సంబంధాలు దేశద్రోహం వంటి అంశాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)వేయాలని కోరారు. ఆ కమిటీ పత్యేక దర్యాప్తు చేపడితే ఆ మూలాలు మోడీ ఇంటి దగ్గరే తేలతాయని బ్రిటాస్ వ్యాఖ్యానించారు. ఎందుకంటే మనం ఐక్యరాజ్యసమితి ప్రజాస్వామ్య నిధికి విరాళం ఇస్తున్నాం. దానికీ సొరేస్‌కూ సంబంధం వుంది. మరి మనమే ఆయనకు డబ్బు పంపుతున్నామా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో అమెరికా పాత్ర గురించి ఎందుకు మాట్లాడటం లేదు? అదానీ గురించి విస్తారంగా వచ్చినదాన్ని దాటేసి కృత్రిమంగా సొరేస్ రచ్చ ఎందుకు తెచ్చినట్టు?ఇటలీ వెబ్‌సైట్ మీడియాపార్ట్ రఫేల్ హెలికాప్టర్ల గురించి బయటకు తీసినదాన్ని వదలిపెట్టి సోరేస్‌పై ఏదో రాసిందని ఇక్కడ మీడియాలో కథనాలు వదిలింది. తమ పేరును అనవసరంగా తీసుకొస్తున్నారని మీడియా పార్ట్ ఖండన కూడా ప్రకటించింది.

# సమ భావం!

రెండువేల ఏళ్లనాటి మనువాదం ఇప్పటికీ భారతీయ సమాజాన్ని ఏదో ఒక రూపంలో పీడిస్తూనే వుంది. 'స్త్రీ ఎప్పుడూ తండ్రి, భర్త, కొడుకు సంరక్షణలోనే వుండాలని, వేధించి హింసించే భర్తను కూడా పూజించాలి' అనే పురుషాధిక్య భావజాలాన్ని ఆధునిక యుగంలోనూ చలామణీ చేసేందుకు మనువాదులు యత్నిస్తున్నారు. దానికి నిదర్శనమే నేటికీ కొనసాగుతోన్న లింగ వివక్ష. స్త్రీ పట్ల సమాజం ఎంత అమానవీయంగా ప్రవర్తిస్తోందో తెలుపుతూ 'నువ్వు ఆడదానివి, గీత దాటకూడని దానివి, మచ్చపడితే మాయని దానివి' అంటుందని చెబుతారు అబ్బూరి ఛాయాదేవి. ఈ మచ్చలు, గీతలు స్త్రీలకే గాని పురుషులకు లేవంటుందీ సమాజం. ఈ సమాజంలో అమ్మాయిలకు అడుగడుగునా అవరోధాలే.. వారి కదలికలపై ఎన్నో ఆంక్షలు, నిర్బంధాలు. పాప-బాబు, అమ్మాయి-అబ్బాయి, మహిళ-పురుషుడు అన్న ఈ పదాల మధ్య గీతలు చెరిపేసి, సమానం అని చెప్పాలనుకున్నా, పురుషాధిపత్య భావజాలం ఏదోఒక రూపంలో మొలకెత్తుతూనే వుంది. ఇంట్లో కనీసం ఒక్క మగపిల్లాడైనా వుండాలని కోరుకునే భావన బలంగా వేళ్లూనుకుని వుంది. అమ్మాయిలైతే పెళ్లి తర్వాత అత్తవారింటికి వెళ్లిపోతారు, అదే అబ్బాయిలైతే వృద్ధాప్యంలో తమ బాగోగులు చూసుకుంటారని, తమకు ఆదరువుగా వుంటారని కొందరు తల్లిదండ్రులు భావిస్తుంటారు. కానీ, కొడుకు కంటే కూతురే నయమని అనుభవం చెబుతోంది.

సమాజం అన్ని రంగాల్లోనూ మారుతున్నా%ొ% అమ్మాయిలు- అబ్బాయిల పెంపకం విషయంలో మాత్రం పెద్దగా మార్పు చోటుచేసుకోలేదు. 'వాడికేం? మగమహారాజని/ ఆడా, మగా వాగినప్పుడే అర్థమైపోయింది/ పెళ్లంటే పెద్ద శిక్ష అని/ మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని/ మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే/ మమ్మల్ని విభజించి పాలిస్తోందని' అంటారు సావిత్రి. ఈ తరహా విభజన ప్రాథమిక పాఠ్యాంశాల నుంచి సాహిత్యం వరకూ, సీరియళ్ల నుంచి సినిమాల వరకూ అబ్బాయిలకు ప్రాధాన్యతనివ్వడం చూస్తూనే వున్నాం. విద్యలోనూ వివక్షతే. మగపిల్లలను బయట చదువులకు పంపించే తల్లిదండ్రులు ఆడపిల్లలను పంపడానికి సంకోచిస్తారు. ఎవరో ఒకరినే చదివించాల్సిన పరిస్థితివుంటే%ొ% అబ్బాయిలకే ప్రాధాన్యతనిస్తారు. పిల్లల పుట్టుక దగ్గర నుంచి పెంపకం వరకూ ఈ వివక్ష అడుగడుగునా కొనసాగుతూనే వుంది. గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే పిండ దశలోనే అంతమొందిస్తున్నారు. 'జనాభా లెక్కల్లో స్త్రీలకంటే పురుషుల సంఖ్యే ఎక్కువ' అని కేంద్ర ప్రభుత్వం గత వందేళ్లుగా నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదికలు చెబుతున్నాయి. ఇదంతా పురుషాధిపత్య భావజాల ఫలితమే. 'భ్రష్టుడా! / అమ్మ రుణం తీరదురా/ అమ్మకు అమ్మవై పుడితే తప్ప' అంటారు ఆచార్య గోపి. ఈ మార్దవం అబ్బాయిల్లో జీర్ణించుకునేలా పెంచడం తల్లిదండ్రుల బాధ్యత. అమ్మాయి, అబ్బాయి సమానమేనన్న భావన ఇంటి నుంచి, చిన్న వయసు నుంచే మొదలవ్వాలి. అది తల్లిదండ్రుల బాధ్యత. ఇంటర్నెట్ యుగంలో సోషల్‌మీడియా, ఏఐ వంటి మాధ్యమాలు అందుబాటులో వున్న నేపథ్యంలో టీనేజ్ పిల్లల భావోద్వేగాలను నిశితంగా గమనిస్తుండాలి. ఒకవైపు కార్పొరేటీరణ, మరోవైపు మనువాదం నేర్పిన సనాతనధర్మం పురుష మెదళ్లలో చెత్తలా పేరుకుపోతోంది. ఈ చెత్తను తొలగించే బాధ్యత ఇంట్లో తల్లిదండ్రులది, పాఠశాలలో ఉపాధ్యాయులది. ఇంట్లో తల్లిని, చెల్లినీ గౌరవించడం నేర్పాలి. బయటి స్త్రీలకు కూడా అంతే గౌరవ మర్యాదలివ్వాలి. పాఠ్యాంశాల్లోనూ అమ్మాయి-అబ్బాయి సమానమన్న భావన పాదుకొల్పాలి. ఆ దిశగా అబ్బాయిలను పెంచాలి. వారి మానసిక వికాసానికి తోడ్పడాలి. వంట చేయడం, ఇల్లు తుడవడం వంటివి కేవలం అమ్మాయిల పని మాత్రమే కాదు, అబ్బాయిలూ నేర్వాలన్న విజ్ఞత తల్లిదండ్రులే నేర్పాలి. 'అన్ని బాధ్యతల్నీ సమానంగా పంచుకునే మనం/ మన బరువు దించేందుకు చేయందించరేమని నిలదీయాలి/ మన పిల్లల నుంచైనా/ ఇంటి పనంటే ఇంతులది కాదని నేర్పాలి/ అమ్మాయిలతో పాటు అబ్బాయికీ అంట్లు తోమడం అలవాటు చేయాలి' అంటారు పాటిబండ్ల రజని. అబ్బాయిల పెంపకంలో ఈ తరహా మార్పు అవసరం.



# నాలుగు బిల్లులకు మండలి ఆమోదం





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ**
నాలుగు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సవరణ బిల్లు, తెలంగాణ మున్సిపాల్టీల సవరణ బిల్లు, తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లు, తెలంగాణ భూభారతి బిల్లులు ఆమోదం పొందినట్టు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి ప్రకటించారు. అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు చెప్పారు. జీహెచ్ఎంసీ సవరణ బిల్లు, తెలంగాణ మున్సిపాల్టీల బిల్లును ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహా రాల శాఖ మంత్రి డి శ్రీధర్బాబు ప్రవేశపెట్టారు. తెలంగాణ పంచాయతీరాజ్ సవరణ బిల్లును బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిపాదించారు. తెలంగాణ భూభారతి బిల్లును రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ప్రవేశపెట్టారు. వాటిపై సభ్యులు మాట్లా డారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారు.

**-అలాంటి తప్పులు జరగకుండా చూడండి :**

ప్రభుత్వానికి మండలి చైర్మన్ గుత్తా సూచన భూభారతి చట్టం రాకముందే పత్రికలకు ప్రకటన ఇవ్వడం లాంటి తప్పులు జరగకుండా చూడాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. శనివారం శాసనమండలి సమావేశం కాగానే గుత్తా సుఖేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సభ్యుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారంటూ, ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కడా జరిగినా ఎమ్మెల్సీలను విధిగా ఆహ్వానించాల్సిందేనని స్పష్టం చేశారు. అదే విధంగా ఏసీడీఎఫ్ కు సంబంధించి గతంలో కొంత ఖర్చు చేసిన వారికి మిగిలిన డబ్బులు ఇవ్వాలని కోరారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ గవర్నర్



**మెదక్ జిల్లా డిసెంబర్ 22 ప్రజా స్వేచ్ఛ**
100 ఏండ్ల ఘన చరిత్ర కలిగిన మెదక్ చర్చిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం సందర్శించారు. మొదట మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ను సందర్శించారు. కలెక్టరేట్ కు వచ్చిన గవర్నర్ కు కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమా ర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి మెదక్ చర్చిని సందర్శించిన గవర్నర్ ను ప్రెస్ బ్రీటరీ ఇంచార్జ్ శాంతయ్య, చర్చి కమిటీ సభ్యులు పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. చర్చి విఐపి రిజిష్టర్ లో సంతకం పెట్టిన గవర్నర్, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి గురువులు గవర్నర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ చంద్రపాల్, ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, చర్చి సభ్యులు గంట సంపత్, శాంసన్ సందీప్, జాయ్ ముర్రే తదితరులు ఉన్నారు.

# శభాష్ పోలీస్ అన్నలు..

**-ప్రజా సేవ చేయడంలో మీకు మీరే సాటి..మీకు రారు ఎవరు పోటీ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజా స్వేచ్ఛ**
శభాష్ పోలీస్ అన్నలు..ప్రజాసేవ చేయడంలో మీకు మీరే సాటి..మీకు రారు ఎవరు పోటీ అన్నట్లుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి పోలీసులు ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మొగుళ్ళపల్లి ఎస్ఐ బోనగాల అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని ముల్కలపల్లి-పర్లపల్లి గ్రామాల మధ్యన మూల మలుపుల వద్ద ఏపుగా పెరిగిన ముళ్ళపోదలు వాహనదారుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుండడంతో జెసిబి సహాయంతో అట్టి ముళ్ళ పొదలను బ్లూ కోర్ట్ సిబ్బంది దగ్గరుండి తొలగించేశారు. తప్పు చేస్తే కఠినంగా వ్యవహరించే పోలీసులు..ప్రజలకు ఏ ఇబ్బందులు కలిగిన ప్రజాసేవలో ముందుంటారని ఈ సందర్భంగా ప్రజలు, మానవతావాదులు,ఉద్యోగులు, మేధావులు, వారిని అభినందిస్తున్నారు.


# గ్రామాలలో మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించండి

**-అవాంతరాలతో ప్రజలు, రైతులు ఎక్కడా ఇబ్బంది పడకూడదు**
**-ఆర్డీఎస్ స్కీం పై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష**
**-నసనకోట పంచాయతీలో జరుగుతున్న పనుల పరిశీలన**



**అనంతపురం డిసెంబర్ 22 ప్రజా స్వేచ్ఛ**
వ్యవసాయానికి, గ్రామాలకు సరఫరా అవుతున్న విద్యుత్ లో ఎక్కడా అవాంతరాలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. నసనకోట పంచాయతీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డీఎస్ స్కీం పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా విద్యుత్ శాఖ ఆపరేషన్స్ ఈఈ శివరాములు, కన్స్ట్రక్షన్స్ ఈఈ శ్రీధర్, కన్స్ట్రక్షన్స్ ఏఈ నజురుద్దీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆర్డీఎస్ స్కీం పై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎక్కడైతే సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయో.. ఆ స్థానంలో 25 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి, కేబుల్స్ మార్చివేసి కండక్టర్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల్లో పనులు చేపట్టినట్లు వివరించారు. ముందుగా నసనకోట పంచాయతీలో జరుగుతున్న పనుల గురించి ఎమ్మెల్యే సునీత సమీక్షించారు. పంచాయతీలో జరుగుతున్న పనులను స్వయంగా ఆమె పరిశీలించారు. ఈ విధానం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా ఉంటుందని.. ఎలాంటి అంతరాయాలు ఉండవని విద్యుత్ శాఖ అధికారులు వివరించారు. నసనకోట పంచాయతీ తరహాలోనే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఈ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. గ్రామాల్లో అలాగే వ్యవసాయానికి అందుతున్న విద్యుత్తులో తరచూ అంతరాయం ఏర్పడి ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. ఇక నుంచి అలాంటి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# పెండింగ్ సాదాబైనామాలకు త్వరలోనే మోక్షం






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ**
కొత్త చట్టానికి అసెంబ్లీ ఆమోదం తెలపడంతో పెండింగ్ సాదాబైనామాలకు త్వరలోనే మోక్షం కలుగనుంది. జూన్ 2, 2014 నాటికి తెల్లకాగితాలపై ఒప్పందాల (సాదాబైనామా) ద్వారా జరిగిన కొనుగోళ్లను క్రమబద్ధీకరించాలని ఆర్ఓఆర్ -2024 చట్టం సెక్షన్ 6(1) కింద ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్డీఓ స్థాయిలో విచారణ చేపట్టిన తర్వాత వాటిని క్రమబద్ధీకరణ చేయనున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం సాదాబైనామా రూపంలో భూములు కొని అనుభవిస్తున్నా సరైన పత్రాలు లేకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వం వారిని రైతులుగా గుర్తించడం లేదు. అయితే వీటిని క్రమబద్ధీకరించడం కోసం గత ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించినా వాటిని పరిష్కరించటంలో విఫలమైంది. తాజాగా ప్రస్తుత ప్రభుత్వం కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా సాదాబైనామాలకు భూ హక్కులు వర్తింపజేస్తామని వెల్లడించడంతో దరఖాస్తుదారుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

# యువజన విభాగాన్ని బలోపేతం చేయండి

**సాకే చంద్రకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత సూచన**




**అనంతపురం డిసెంబర్ 22 ప్రజా స్వేచ్ఛ**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడంతో ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున యువతతో అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో సాకే చంద్రశేఖర్ కలిశారు. పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువకులకు సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. అంతకుముందు అనంత వెంకట రామిరెడ్డి స్వగృహం వద్ద యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరం చేసుకున్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 22 రామన్నపేట ప్రతినిధి**

మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో పట్టణ కేంద్రానికి చెందిన ఎండి బద్రుద్దీన్ కూతురు వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది తదనంతరం రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల నాయకులు ఎండి మోసబ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ఎండి అమీర్ జిల్లా నాయకులు ఎస్.కె చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బొడ్డు అలయ్య లవణం రాము రామిని లక్ష్మణ్ ఎండి ఏజాస్ బాసాని రాజు కల్లూరి నరేష్ ఎండి అంజాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నారపల్లి లో ఓరుగల్లు స్పైసస్ హెూటల్ ను ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి




**ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 22 పోచారం మున్సిపాలిటీ**

పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి లో ఓరుగల్లు స్పైసస్ హెూటల్ ను ఆదివారం రోజు ప్రారంభించి రాఘవేందర్ రెడ్డి,వివేక్ లకు శుభాకాంక్షలు తెలియజేసిన మిర్చి ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,వైస్ చైర్మన్ నాయక్,కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్,సింగిరెడ్డి సాయిరెడ్డి,నాయకులు బండారి శ్రీనివాస్,గౌడ్, పాలుగుల మాధవ రెడ్డి,బొక్కా ప్రభాకర్ రెడ్డి,సామల బుచ్చిరెడ్డి,ఆకిటి బాల్ రెడ్డి,అబ్బా వతి నర్సింహా,సుర్వి శ్రీనివాస్ గౌడ్, మోటు పల్లి శ్రీనివాస్,బండారి ఆంజనేయులు,వివిధ పార్టీల నాయకులు యాజమాన్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది

**-బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్**




**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,డిసెంబర్ 22**

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్, లీడర్షిప్ జాతీయ అవార్డు-2024 ను ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో టీజేఏస్ అధినేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పీడిత తాడిత వర్గాల ఉన్నతి కోసం విశేష సేవలందించినందుకు జాతీయస్థాయి అవార్డు రావడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. ఈ అవార్డు తనకు సమాజంలో మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణరాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్, జీసిఏస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, ప్రముఖదీక్షితులు దైవజ్ఞ శర్మ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి గంజ్ పాఠశాలలో గణిత,ఆహార దినోత్సవం





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిది యాదగిరిగుట్ట,డిసెంబర్ 22**

ప్రభుత్వ పాఠశాల గంజ్ భువనగిరి లో ఘనంగా ఆహారోత్సవం, గణిత ఉత్సవం కార్యక్రమాలను నిర్వహించారు . శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ బోనగిరి లో తల్లిదండ్రుల సమావేశ ఏర్పాటు చేసారు .ఈ సందర్భంగా భాగంగా ఫుడ్ ఫెస్టివల్, రామాను జయంతి సందర్భంగా గణిత దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఈ. నాగవర్ధన్ రెడ్డి సార్ హాజరై ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను, విద్యార్థులు స్వతహాగా తయారుచేసిన గణిత టి ఎల్ ఎం ను సందర్శించి విద్యార్థులను అడిగి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. తదనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు . ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు ఏ. వి. ఎస్. ఆర్. మూర్తి, విజయశ్రీ, ఉపేంద్ర, రమణ, ఉమా, శర్మ పి సంతోష్.డి రామలింగయ్య, శ్రవన్,వాణి , శెహనాజ లు పాల్గొన్నారు.

## సాంస్కృతిక పునర్వికాసం అవసరం

**-పెనుగొండ లక్ష్మీనారాయణ,అరసం జాతీయ అధ్యక్షులు**




**ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 22 గుంటూరు ప్రతినిధి**

భారత సమాజంలో సాంస్కృతిక పునర్జీవనం, పునర్వికాసం నేడు ఎంతైనా అవసరం ఉందని అరసం జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకోబోతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈనెల 22వ తేదీ ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా ఏర్పాటు చేసిన పెనుగొండ లక్ష్మీనారాయణ అభినందన సభకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ కులాలు, మతాలు, అసమానతలు, విద్వేషాలు లేని సమాజాన్ని సాధించుకున్న రోజున గురజాడ, శ్రీశ్రీ, గుర్రం జాషువా ల సాహిత్యం చదివే అవసరం ఉండదన్నారు. ప్రజలు పఠనా శక్తిని పెంచుకోవాలని, అద్భుతమైన తెలుగు సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేస్తూ సమాజ చైతన్యానికి తోడ్పడాలన్నారు. రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న సామ్యవాద, లౌకిక వాదాలకు తూట్లు పొడుస్తూ కషాయికరణ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సాహితీవేత్తలపై దాడులు చేస్తూ భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని వివరించారు. తన తల్లిదండ్రులు తనను అత్యంత ప్రజాస్వామ్యంగా పెంచారని, నేడు తనకు లభిస్తున్న పురస్కారం అరసం సంస్థకే దక్కుతుందని కృతజ్ఞత తెలిపారు. ప్రధాన వక్తగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ గత 50 సంవత్సరాలుగా అందిస్తున్న సాహిత్యం సమాజ మలుపులో కీలక పాత్ర పోషించిందన్నారు. పెనుగొండతో ముచ్చట్లు, వారి మండలీకంతో కూడిన చలోక్తులు అర్థవంతంగా ఉండి ఆలోచన రేకెత్తిస్తాయని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ పెనుగొండ లక్ష్మీనారాయణ కథా ప్రేమికుడని, నిర్మోహమాట విమర్శకులని అన్నారు. తన జీవితాన్ని పొగాకు కంపెనీలో గుమస్తాగా ప్రారంభించి, అంచెలంచలుగా ఎదిగి స్వయంకృషితో జాతీయ స్థాయికి చేరడం హర్షణీయమన్నారు. అభ్యుదయ వామపక్ష భావాలతో తన జీవితం మొత్తం కొనసాగుతుందన్నారు. పెనుగొండ లక్ష్మీనారాయణ విమర్శ వ్యాసాలు దీపిక కు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. హిందూ కళాశాల తెలుగు శాఖాధిపతి ప్రొఫెసర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు ప్రసంగిస్తూ సాహిత్యానికి రచ్చబండ, వేల మిత్రులకు అండ, మా పెనుగొండ అని వారి సాహితీ సేవలను కొనియాడారు. పెనుగొండ వారి స్నేహభావంతో పూర్తిగా ప్రభావితమైన వ్యక్తినని తన అనుభవాలను పంచుకున్నారు. ఫోటోజనిక్ మెమొరీ పెనుగొండ లక్ష్మీనారాయణకు కలిగిన అద్భుత వరమని తెలిపారు. అరసం రాష్ట్ర కార్యదర్శి కె. శరత్ చంద్ర ప్రసంగిస్తూ అరసంలో సామాన్య సభ్యునిగా చేరి, 50 సంవత్సరాలు పయనించి జాతీయ అధ్యక్షులుగా ఎంపిక కావటం, నేడు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సాధించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, ప్రముఖ సాహితీ వేత్తలు డాక్టర్ వి. సింగారావు, డాక్టర్ సూర్యదేవర రవికుమార్, కాట్రగడ్డ దయానంద్, సీనియర్ జర్నలిస్ట్ జర్నలిస్టు యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతి రావు, రచయిత సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి, సీనియర్ న్యాయవాది గూడవల్లి నాగేశ్వరరావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పెనుగొండ లక్ష్మీనారాయణకు శాలువా కప్పి, మెమెంటో అందించి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

## జోత్రింగల దర్శనము కై ఆరు నెలల క్రితం సైకిల్ పై యత్ర చేపట్టిన.. హిందూ యువ కిశోరలు




**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట డిసెంబర్ 22**

హిందూ సాంబ్రాజ్యా నిర్మాత అయిన.. ఛత్రపతికి శివాజీ ఆకాంక్షించిన హిందూ రాష్ట్ర సాధనకై.. ఇద్దరు యూవ కిశోరలు.. అఖండ భారత దేశం వ్యాప్తంగా... ఉన్న జోతిర్లింగలను... సైకిల్ యాత్ర పై సుమారు 10,000 కిలోమీటర్లు అరు నెలల క్రితం మహా రాష్ట్ర బాదర్ నుండి బయలుదేరి జోత్రింగలను దర్శింస్తూ ఎంతో సహసోప్రేతను యాత్ర ను చేపట్టగా రాజపేట లో వారికి ఘన స్వాగతం పలికారు. ఇట్టి యాత్ర ప్రేరణ ద్వరా హిందూ యువతి, యూవకులు హిందూ రాష్ట్ర నిర్మాణార్థం... చేయాలని.సిద్దయ్య స్వామి ,కథం రాజేశ్వర్ ఆకాంక్షించారు...వీరికి రాజపేట హిందూ కిశోరలు స్వాగతం పలికారు అదేవిధంగా జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2000 మరియు కోయ మధు 500 యాత్ర ఖర్చులకు సహాయం చేసారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం

**- శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ గాంధీ**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, డిసెంబర్ 22 ప్రజా స్వేచ్ఛ**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగూడకు చెందిన బజరావు నర్స్ బాయికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.2.50 లక్షల ఆర్థిక సహాయానికి సంబందించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసాను ఇస్తుందని వివరించారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన గాంధీకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, అనిల్, మహేందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చు

– కేర్ఎడ్జ్ రేటింగ్స్ అంచనా

CareEdge
GLOBAL RATINGS
A subsidiary of CARE Ratings Limited

**ముంబయి**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని కేర్ఎడ్జ్ రేటింగ్స్ అంచనా వేసింది. వచ్చే 2025–26లో 6.7 శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ప్రపంచ అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్‌లో సుస్థిర వృద్ధి కొనసాగనుందని తన 2025కి సంబంధించి సెక్టార్ ఔట్‌లుక్–2025లో విశ్లేషించింది. ”అంతర్జాతీయ అనిశ్చిత వాతావరణం మధ్య ప్రయివేటు మూలధన వ్యయంలో ఊహించిన స్థాయిలో కార్యరూపం దాల్చనందున దీర్ఘకాలిక పెట్టుబడుల్లో సంకోచం ఉంటుంది. అయినప్పటికీ ద్రవ్య విధాన సడలింపు మద్దతుతో 2025లో ప్రైవేట్ పెట్టుబడిలో మెరుగుదలని ఉండొచ్చు.” అని కేర్ఎడ్జ్ రేటింగ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సచిన్ గుప్తా పేర్కొన్నారు.

# మళ్లీ భారీగా తగ్గిన బంగారం ధరలు

ఇటీవల వరకు బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర 80 వేల మార్క్ ను సైతం దాటింది. కానీ గత కొద్ది రోజులుగా వాటి ధరలు కొద్ది కొద్దిగా తగ్గుతూ దిగి వస్తున్నాయి. ఆదివారం 22 క్యారెట్ల బంగారం 100 గ్రాముల ధర 7,10,000 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం 100 గ్రాముల ధర 7,74,500 గా ఉంది. గత వారం కిలో వెండి ధర సైతం రూ. లక్ష మార్కుకు చేరుకొంది. ఇక వెండి ధరను పరిశీలిస్తే.. వాటి ధర సైతం తగ్గుతూ వస్తోంది. ఈ వారం ప్రారంభంలో కిలో వెండి ధర రూ. 99,900 ఉండగా.. నేడు.. అంటే ఆదివారం కిలో వెండి ధర రూ. 99,000గా ఉంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.7,74,500, 22 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.7,10,000గా ఉంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో మాత్రం దేశంలోని వివిధ




ప్రాంతాల కంటే.. పసిడి ధర గరిష్టంగా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.7,76,000గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 7,11,500గా ఉంది.

**ప్రధాన నగరాల్లో బంగారం ధర (100 గ్రాములు) ఎంత ఉందంటే..**

హైదరాబాద్ లో రూ. 7,10,000 (22 క్యారెట్లు), రూ. 7,74,500 (24 క్యారెట్లు)

విజయవాడ: రూ. 7,10,000 (22 క్యారెట్లు), రూ.7,74,500 (24 క్యారెట్లు)

విశాఖపట్నం: రూ. 7,10,000 (22 క్యారెట్లు), రూ. 7,74,500 ( 24 క్యారెట్లు)

**ఇక ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర.. ఏ విధంగా ఉందంటే..**

హైదరాబాద్: రూ. 99,000

విజయవాడ: రూ. 99,000

విశాఖపట్నం: రూ. 99,000

# 2024లో రికార్డ్ ఐపీఓలు

– రూ.1.6 లక్షల కోట్ల నిధుల సమీకరణ

– ఈ వారంలో మరో మూడు ఇష్యూలు

**ముంబయి**

ప్రస్తుత ఏడాది 2024లో రికార్డ్ స్థాయిలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపిఒ)లు నమోదయ్యాయి. నిధుల సమీకరణలో నూతన మైలురాయిని తాకాయి. అనుకూలమైన మార్కెట్ పరిస్థితుల వల్ల రూ.1.6 లక్షల కోట్ల నిధులు సమీకరించాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా దేశ మార్కెట్ల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో రూ.27,870 కోట్ల ఐపిఒతో రికార్డ్‌ను నమోదు చేసింది. 2023తో పోల్చితే 2024లో ఐపిఒకు వచ్చిన కంపెనీల సగటు నిధుల సమీకరణ రెట్టింపై రూ.1,700 కోట్లకు చేరింది. గతేడాది ఇష్యూల సగటు మొత్తం రూ.867 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఒక్క డిసెంబర్‌లోనే 15 కంపెనీలు ఐపిఒకు




వచ్చాయి. స్టాక్ ఎక్స్చేంజీల సమాచారం ప్రకారం.. 2024లో 90 తొలి పబ్లిక్ ఇష్యూలు వచ్చాయి. మొత్తంగా రూ. 1.6 లక్షల కోట్లు సమీకరించబడ్డాయి. అదనంగా వొడాఫోన్ ఐడియా ఫాలోఆన్‌ఆఫర్ రూ.18,000 కోట్లు సమీకరించింది. డిసెంబర్ 23–24 తేదీల్లో ముగియనున్న ఎనిమిది ఐపిఒలు కూడా ఇందులో ఉన్నాయి. 2023లో 57 కంపెనీలు ఐపిఒకు వచ్చి రూ.49,436 కోట్ల నిధులు సమీకరించాయి. 2021లో 63 కంపెనీలు రూ. 1.2 లక్షల కోట్లను సమీకరించాయి. ”పెరుగుతున్న రిటైల్ భాగస్వామ్యం, బలమైన దేశీయ ఇన్‌ఫ్లోలు, ఎఫ్‌పిఐల క్రియాశీల భాగస్వామ్యం, ప్రయివేటు పెట్టుబడులు పెరుగుదల, మౌలిక సదుపాయాలు, కీలక రంగాలపై ప్రభుత్వ కీలక దృష్టి సమిష్టిగా నిధుల సేకరణకు మద్దతును అందించాయి.” అని ఆనంద్ రాఠీ అడ్వైసర్స్ డైరెక్టర్ వి ప్రశాంత్ రావు పేర్కొన్నారు.

# అండర్ 19 ఆసియా మహిళల టీ20 చాంపియన్‌గా భారత్

మహిళల అండర్–19 ఆసియాకప్ టోర్నీలో యువ భారత్ అదరగొట్టింది. టోర్నీలో అపజయమెరుగని నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత జట్టు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది. దీంతో ఆసియా క్రికెట్ కౌన్సిల్ తొలిసారిగా నిర్వహిస్తున్న టోర్నీని టీమ్‌ఇండియా సొంతం చేసుకున్నది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 117 పరుగులకు పరిమితమయింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన బంగ్లా జట్టు 76 రన్స్‌కే ఆలౌట్ అయింది. దీంతో 41 రన్స్‌తో విజయం సాధించిన యువ భారత్ టోర్నీని విజేతగా నిలిచింది.టాస్ గెలిచిన బంగ్లాదేశ్.. భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే బ్యాటర్లు విఫలమవడంతో 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 117 రన్స్‌కే పరిమితమైంది. అయితే కష్టాల్లో ఉన్న జట్టును తెలంగాణ యువ కెరటం గొంగడి త్రిష మరోసారి ఆదుకుంది. 5 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 41






బాల్స్‌లోనే 52 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో బ్యాటర్ మైథిలి వినోద్ 12 బాల్స్‌లోనే 17 పరుగులు రాబట్టింది. ఇక చేజింగ్‌కు దిగిన బంగ్లా బ్యాటర్లు భారత బౌలర్లను ఎదుర్కొలేకపోయారు. దీంతో 18.3 ఓవర్లలో 76 రన్స్‌కే ఆలౌట్ అయ్యారు. ఆయుశి శుక్లా 3 వికెట్లు తీయగా, పరుణికా సిసోడియా 2 వికెట్లు పడగొట్టింది.

## స్పోర్ట్స్


# అమెరికా కెప్టెన్ అనికకు సన్మానం




ప్రతిష్ఠాత్మక ఐసీసీ అండర్–19 ప్రపంచకప్‌లో పాల్గొనే అమెరికా మహిళల జట్టు కెప్టెన్ కొలన్ అనికారెడ్డి, లెగ్‌స్పిన్నర్ ఇమ్మడి శాన్విని సెంటర్ ఫర్ క్రికెట్(సీఎఫ్‌సీ) ఎక్సలెన్స్ అకాడమీ ఘనంగా సన్మానించింది. ఆదివారం అకాడమీ నిర్వహకులు భరణి, చీఫ్‌కోచ్ జగదీశ్‌రెడ్డి కలిసి అభినందించారు.అమెరికా అండర్–19 జట్టులో కీలక ప్లేయర్లు ఉన్న వీరు తెలుగు మూలాలు కల్గిన వారు. గత కొద్ది నెలలుగా హైదరాబాద్‌లో ఐసీసీ లెవల్–3 కోచ్ జగదీశ్‌రెడ్డి దగ్గర వీరు శిక్షణ తీసుకుంటున్నారు. వీరికి సీఎఫ్‌సీ నిర్వాహకులు భరణి క్రికెట్ కిట్లను అందజేశారు. భవిష్యత్‌లోమరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# రోహిత్ శర్మ మోకాలికి గాయం

ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టుకు ముందు భారత్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో సూపర్‌ఫామ్‌మీదున్న ఓపెనర్ కేఎల్ రాహుల్ ఇంజ్యూరీ అవగా.. తాజాగా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా గాయపడ్డాడు. మెల్‌మోర్న్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా హిట్‌మ్యాన్‌కి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ దయాను ఎదుర్కొనే క్రమంలో రోహిత్ ఎడమ మోకాలికి బాల్ బలంగా తగిలింది. దీంతో అతడు నొప్పితో విలవిలలాడినట్లు పలు రిపోర్టులు పెర్కొన్నాయి. వెంటనే అతనికి ఫిజియో ఐస్ ప్యాక్‌ను తెచ్చి మోకాలి మర్ధన చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే రోహిత్ గాయంపై బీసీసీఐ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు.కాగా, శనివారం నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న



సమయంలో కేఎల్ రాహుల్ కుడిచేతికి బంతి బలంగా తాకిన విషయం తెలిసిందే. దీంతో వెంటనే ఫిజియో ప్రాథమిక చికిత్స అధించాడు. అయితే రాహుల్ గాయం అంత తీవ్రమైనది కానట్లు తెలుస్తున్నది. ఇక రోహిత్ బాక్సింగ్ డే టెస్ట్‌కు దూరమైతే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్‌లో ఎవరినో ఒకరిని తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 26 నుంచి బాక్సింగ్ డే టెస్టు ప్రారంభం కానుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరుజట్లు 1–1తో సమానంగా ఉన్నాయి. మూడో టెస్టు డ్రాగా ముగిసింది.




## గేమ్ ఛేంజర్' నుంచి 'దోప్' సాంగ్ వచ్చేసింది

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'గేమ్ ఛేంజర్' నుంచి మరో సాంగ్ విడుదలైంది. డల్లాస్‌లో ప్రీరిలీజ్ వేడుక సందర్భంగా 'దోప్' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటకు రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. తమన్, రోషిణి జేకేవీ, పృథ్వీ, శ్రుతి రంజని ఆలపించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## అనుకున్నట్టే ట్రోల్ చేశారు

మరి సోషల్ మీడియా ఊరుకుంటుందా!? ట్రోల్స్ మొదలయ్యాయి. ఆ వీడియో షేర్ చేస్తూ, రష్మికను ఆటపట్టించడం మొదలుపెట్టారు. దాంతో నాలిక కరుచుకున్న మన నేషనల్ క్రష్.. వెంటనే మరో వీడియో పోస్ట్ చేసింది.. 'గిల్లీ.. ఒక్కడు రీమేక్ కదా.. ఇంటర్వ్యూ అవ్వగానే అనుకున్నా వీడియోను ట్రోల్ చేస్తారని. అనుకున్నట్టే జరిగింది.. నిజంగా సారీ.. 'పోకిరి'ని అదే పేరుతో తమిళంలో రీమేక్ చేశారుకదా.. నాకు తెలుసు. ఏదేమైనా నాకు వారి సినిమాలన్నీ ఇష్టమే..' అంటూ ఫన్నీ ఎమోజీలు జోడించింది రష్మిక. ఇదిలావుంటే.. 'పుష్ప2' హిట్‌తో మంచి జోష్ మీదున్న ఈ అందాల భామ చేతులో ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కుబేరా, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నది. మాటల్లో పొరపాట్లు దొర్లడం సహజం. ముఖ్యంగా సినిమాల విషయంలో ఓ పేరుకు బదులు మరో పేరు చెప్పేయడం ప్రతి ఒక్కరికీ జరుగుతూనే ఉంటుంది. ఇటీవల రష్మిక మందన్నా ఓ ఇంటర్వ్యూలో అలాంటి పొరపాటే చేసింది. విజయ్ 'గిల్లీ' సినిమా గురించి మాట్లాడుతూ 'నేను థియేటర్లో చూసిన తొలి సినిమా 'గిల్లీ'. వెండితెరపై చూసిన తొలి హీరో విజయ్ సార్. అందులోని పాటలంటే నాకు చాలా ఇష్టం. ఆ పాటలకు ఎన్నోసార్లు స్టేజ్‌పై డాన్సులు చేశా.' అని చెప్పుకొచ్చింది. అంతవరకూ బాగానే ఉంది.. చివర్లో 'గిల్లీ.. తెలుగులో మహేశ్ సార్ నటించిన 'పోకిరి'కి రీమేక్' అని సెలవిచ్చేసింది. నిజానికి 'గిల్లీ'.. మహేశ్ 'ఒక్కడు' సినిమాకు రీమేక్.



## శరవేగంగా వార్2

తారక్ ప్రస్తుతం 'వార్ 2'లోని తన పార్ట్‌ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే ఈ సినిమా చాలా భాగం షూటింగ్ పూర్తయింది. ఇండియాతోపాటు దుబాయ్, మలేషియాలో మూడు షెడ్యూల్స్ పూర్తి చేశారు దర్శకుడు ఆయాన్ ముఖర్జీ. రీసెంట్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్ సోలో ఎపిసోడ్స్‌తోపాటు హృతిక్‌పై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్‌ని పూర్తి చేసుకొని ఇటీవలే తారక్ హైదరాబాద్ చేరుకున్నారట. 'దేవర' షూటింగ్ పూర్తవ్వగానే గ్యాప్ తీసుకోకుండా 'వార్ 2'ని మొదలుపెట్టేశారు తారక్. ఈ సినిమా పూర్తిచేసి, వెంటనే ప్రశాంత్‌నీల్ ప్రాజెక్ట్‌లోకి ఎంట్రీ ఇవ్వాలి. నిజానికి జనవరి నుంచే ప్రశాంత్‌నీల్ సినిమాను పట్టాలెక్కించాలనుకున్నాడు తారక్. కానీ 'వార్2' లేట్ అవ్వడంతో ఈ సినిమా షూటింగ్ ఫిబ్రవరికి మారింది. అందుకే ఎట్టిపరిస్థితుల్లో జనవరిలో 'వార్ 2'కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారాయన. ఆగస్ట్ నుంచి 'వార్2' ప్రమోషన్స్ కూడా ఎన్టీఆర్ డేట్స్ ఇవ్వాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని యష్‌రాజ్ సంస్థని తారక్ పరుగులు పెట్టిస్తున్నారని వినికిడి.



## అల్లు అర్జున్ కంటే గొప్పగా ఇంకెవ్వరూ నటించలేరు'..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన చిత్రం 'పుష్ప-2 ది రూల్. డిసెంబర్ 5న విడుదలైన ఈ సినిమా భారీ వసూళ్లు సాధిస్తోంది. తెలుగుతో తమిళ్, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లోనూ పుష్ప 2 సినిమా అదరగొడుతోంది. ముఖ్యంగా బన్నీ సినిమా ధాటికి బాలీవుడ్ రికార్డులన్నీ బద్దలైపోయాయి. ఇప్పటికే పుష్ప 2 సినిమాకు దాదాపు రూ. 1600 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. ఇక పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కూడా పుష్ప 2 సినిమాను చూసి సోషల్ మీడియాలో తమ అభిప్రాయలను పంచుకుంటున్నారు. తాజాగా టాలీవుడ్ ప్రముఖ నటి పూనమ్ కౌర్ పుష్ప 2 సినిమాను చూసింది. అనంతరం చిత్ర బృందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. 'మొత్తానికి పుష్ప-2 సినిమా చూశాను. తెలంగాణలో సమ్మక్క సారలక్క జాతర ఎలాగో.. గంగమ్మ జాతరను అక్కడ అంత బాగా చూపించారు. మన ఆచార, సంస్కృతి, సంప్రదాయాలను చాలా బాగా చూపించారీ సినిమాలో. అల్లు అర్జున్ కంటే గొప్పగా ఇంకెవ్వరూ అలా నటించలేరు' పుష్ప 2 పై ప్రశంసల వర్షం కురిపించింది పూనమ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట బాగా వైరలవుతోంది. బన్నీ అభిమానులు పూనమ్ పోస్టును తెగ వైరల్ చేస్తున్నారు. అదే సమయంలో 'నీ టైమింగ్ ఏమి బాగోలేదు మేడమ్. అల్లు అర్జున్ అండ్ పుష్ప 2 టీమ్ ఇప్పుడు సమస్యలతో సతమవుతున్నారు. ఇలాంటి టైమ్ లో ఈ పోస్ట్ అవసరమా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.కాగా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమాను వివాదాలు వెంటాడుతున్నాయి. ఈ సినిమా ప్రీమియర్స్ లో భాగంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోయింది. అలాగే ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలోనే.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో సంధ్య థియేటర్ ఘటనపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇక దీనిపై అల్లు అర్జున్ కూడా ప్రెస్ మీట్ పెట్టి తన తప్పు లేదని వివరణ ఇచ్చుకున్నాడు. అనుమతి ఇస్తే ఇప్పుడే శ్రీతేజ్ ను కలుస్తానని కూడా తెలిపాడు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492